ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 16.09.2025 సమయం.1310 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సెప్టెంబర్ 17 ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.
2. రాష్ట్రానికి మరో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తూ కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
3. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల కోసం నిన్న సమ్మెకు దిగిన ప్రైవేటు కళాశాలలు ఈరోజు ప్రభుత్వ హామీతో విరమించాయి.
4. రాష్ట్రంలోని ప్రైవేటు నెట్ వర్క్ ఆసుపత్రులు రేపటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రకటించాయి.

సెప్టెంబర్ 17 బిజెపి

హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సెప్టెంబర్ 17వ తేదీ వేడుకలను కేంద్రప్రభుత్వం విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది. రేపు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే ఈ వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఫోటో ప్రదర్శన, 3డి మ్యూజియంను మొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ ప్రదర్శన రేపటి వరకు సందర్శకులకు అందుబాటులో వుంటుంది.

డెస్క్

సెప్టెంబర్ 17 కాంగ్రెస్

మరోవైపు, సెప్టెంబర్ 17 వేడుకలను రాష్ట్రప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ గన్ పార్క్ లో జరిగే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు. 33 జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, విప్ లు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరిస్తారు.

డెస్క్

అదనంగా యూరియా

రాష్ట్రానికి అదనంగా మరో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తూ కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.. కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఈ కేటాయింపులు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

పి.ఎన్

కాలేజీలు సమ్మె విరమణ

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన చేస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, ప్రభుత్వంతో జరిగిన చర్చల అనంతరం తమ బంద్‌ను

విరమించుకున్నాయి. ఈరోజు నుంచి యధావిధిగా కాలేజీలు కొనసాగుతున్నాయి. మొత్తం 1207 కోట్ల రూపాయల బకాయిల్లో, ప్రస్తుతం 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన 600 కోట్ల రూపాయలను దీపావళి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

డెస్క్

పాస్ పోర్టు సేవ కేంద్రం:

హైదరాబాద్ MGBS మెట్రో స్టేషన్ లో ఆధునీకరించిన నూతన పాస్ పోర్ట్ సేవా కేంద్ర కార్యాలయం అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కేంద్రాన్ని ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆధార్ కార్డు మాదిరి ప్రతి ఒక్కరు పాస్ పోర్ట్ తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం 5 కేంద్రాలలో 4500 స్లాట్ లు అందుబాటులో ఉండగా వీటిని 5 వేలకు పెంచాలని మంత్రి అన్నారు.

MSL

BJP

GST 2.0 చారిత్రాత్మక సంస్కరణలు దేశ ఆర్థిక రంగానికి ఊపునిస్తాయని BJP జాతీయ అధికార ప్రతినిధి సయీద్ జాఫర్ ఇస్లామ్ చెప్పారు. హైదరాబాద్ లో ఈ ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 1991 నాటి ఆర్థిక సంస్కరణలతో పోలిస్తే .. GST 2.0 మరింత ప్రభావాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి అమలులోకి వచ్చే ఈ నిర్ణయాల వల్ల రోజువారీ వస్తువుల ధరలు తగ్గి, ప్రజల ఈజ్ ఆఫ్ లివింగ్... మెరుగు పడుతుందని అన్నారు. BJP మరో జాతీయ అధికార ప్రతినిధి అనిల్ ఆంటోనీ, రాష్ట్ర BJP అధ్యక్షులు N రామచందర్ రావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

MSL

బండిసంజయ్ - (సౌండ్ బైట్)

కరీంనగర్ పాస్ పోర్టు కార్యాలయంలో స్లాట్ల సంఖ్యను 250 నుంచి 500కి పెంచేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కరీంనగర్లో

ఆధునికరించిన రీజనల్ పాస్ పోర్టు నూతన కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి నిన్న రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

(బైట్ – స్నేహజ, పాస్ పోర్ట్ ఆఫీసర్)

పిటిసి కరీంనగర్

గడ్కరీ తెలంగాణ రోడ్లు

కేంద్ర రహదారి, మౌలిక వసతుల నిధి కింద తెలంగాణకు 868 కోట్ల రూపాయల విలువైన 34 రహదారులు, వంతెనలు మంజూరు చేసినట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ సామాజిక మాధ్యమంలో వెల్లడించారు. వీటి మొత్తం పొడవు 422.36 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. ఈ భారీ పెట్టుబడి ఆర్థిక పురోగతికి ఊతమివ్వడంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అభిప్రాయపడ్డారు.

డెస్క్

సమ్మక్క బ్యారేజ్ లెటర్

గోదావరిపై సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు నిరభ్యంతర పత్రం జారీ చేసే విషయమై చర్చించడానికి సమయం ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌ని కోరారు. ఈ మేరకు ఆయనకు ఒక లేఖ రాశారు. నీటి లభ్యతను పెంచేందుకు గోదావరిపై 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ బ్యారేజీని నిర్మిస్తోందని, ఈ ప్రాజెక్టు వెనుక జలాల వల్ల ఛత్తీస్‌గఢ్‌లో కొంత భూభాగం ముంపునకు గురవుతోందని, ముంపు ప్రాంతంలో భూసేకరణ, పరిహారం చెల్లించే విషయంపై చర్చించడానికి సమయం ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

డెస్క్

పి.ఎమ్ ఉజ్జ్వల యోజన (సౌండ్ బైట్)

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక మౌనిక ఆకాశవాణితో మాట్లాడుతూ...ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద తమకు ఉచితంగా ఎల్ పి జి, సిలిండర్ స్టవ్ అందించారన్నారు..

(సౌండ్ బైట్)

పిటిసి రాజన్న సిరిసిల్ల

ఖమ్మం జీఎస్టీ

కేంద్ర ప్రభుత్వం పన్నులు తగ్గించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా చాలా రంగాలపై GST తగ్గించటం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఖమ్మం కు చెందిన సత్యవతి(గృహిణి) ఆకాశవాణికి చెప్పారు.

(సౌండ్ బైట్)

పిటిసి ఖమ్మం

Seva Parv- 3 పునరుత్పాదక, పరిశుభ్ర ఇంధనం:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలన ప్రాతిపదికగా దేశంలో పరివర్తన కోసం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - ప్రత్యేక సీరీస్ లో భాగంగా, మోదీ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగంలో దేశ వ్యాప్తంగా తీసుకొచ్చిన సానుకూల పరివర్తనపై ఈ రోజు ప్రత్యేక కథనాన్ని అందిస్తున్నాం.

*"గత దశాబ్ద కాలంగా, దేశ ఇంధన వ్యవస్థలో గణనీయమైన మార్పు వచ్చింది. విస్తరుస్తున్న సామర్థ్యాలు, సౌర - పవన శక్తి రంగంలో ప్రపంచ నాయకత్వం, విన్నూత్న కార్యక్రమాలతో, దేశం స్వావలంబిత స్వచ్ఛ భవిష్యత్ దిశగా దూసుకుపోతోంది.*

*క్లీన్ ఎనర్జీ అంటే కర్బన ఉద్గారాలను తగ్గించడం మాత్రమే కాదు. హరిత ఉపాధిని కల్పించడం, ఇంధన అందుబాటును పెంచటం, రానున్న కాలంలో క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ ప్రపంచ కేంద్రంగా దేశాన్ని ఎలా తీర్చిదిద్దుతాయో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇలా వివరించారు.*

( Soundbyte - PM MODI - https://www.youtube.com/watch?v=gFnlyFypJ3g )

*మొత్తం విద్యుత్సామర్థ్యంలో, ఇప్పుడు పునరుత్పాదక ఇంధనాలు, శిలాజేతర ఇంధన వనరుల వాటా 49 శాతం వరకు ఉంటే, సౌర విద్యుత్ ఉత్పత్తి గంటకు లక్షా 8 వేల గిగావాట్లను దాటింది. మన దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సౌరవిద్యుత్ ఉత్పాదక శక్తిగా నిలిచింది.*

*ఇప్పుడు PM-KUSUM లాంటి పథకాలు రైతులకు ఇంధన సాధికారత కల్పిస్తున్నాయి. PM-సూర్య ఘర్ పథకం కోటి ఇళ్ళకు 30 గిగావాట్ల సౌరశక్తిని అందించే లక్ష్యంతో కొనసాగుతోంది. సికింద్రాబాద్ నివాసి కల్నల్ రవికుమార్ తన అనుభవాన్ని పంచుకుంటూ, PM సూర్య ఘర పథకంతో తన విద్యుత్ బిల్లు పూర్తిగా తగ్గిపోయిందని చెబుతున్నారు.*

(S/B – రవి కుమార్)

*ప్రతి సోలార్ ప్యానల్, ప్రతి విండ్ టర్బైన్ తో రేపటి పరిశుభ్రమైన, పచ్చని పరివర్తన దిశగా దేశం శక్తివంతమైన అధ్యాయాన్ని లిఖిస్తోంది".*

Desk/MSL

ఆరోగ్య శ్రీ అంతరాయం

రాష్ట్రంలోని ప్రైవేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు రేపటి నుంచి నిలిచిపోనున్నాయి. ప్రభుత్వం నుంచి 1,400 కోట్ల రూపాయలకు పైగా బకాయిలు రావాల్సి ఉందని, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ వెల్లడించింది.

డెస్క్

వాతావరణం

ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట్ జిల్లాలలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం

ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలలో అక్కడక్కడా ఓ మోస్తరు వర్షాలు కురవవచ్చని వివరించింది. హైదరాబాద్ లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడా ఒక మోస్తరు వర్షం కురవ వచ్చని పేర్కొంది.

పిఎన్

నల్గొండ ఏఐ ల్యాబ్

విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ తో పాటు కృత్రిమ మేధస్సు అనుసంధానంతో నైపుణ్యమైన విద్య అందించాలనీ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు.. కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో కోదాడలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ లాబ్ ను ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు..

పిటిసి నల్గొండ